A1TV NEWS

నేటి ఆంధ్రప్రగతి

APTEL 2023/16425

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 95 శుక్రవారం అక్టోబర్ 13 - 2023 పేజీలు 4. వేల :4 /

## ప్రతి పేదవాడి ముఖంలో

# ఆనందం చూడాలన్నదే నా లక్ష్యం.



ఆంధ్ర ప్రగతి సామర్లకోట అక్టోబర్ 12:
“చంద్రబాబు కంటిన్యూగా నెలరోజులపాటు మన రాష్ట్రంలో ఉన్నారా?. చంద్రబాబు ఇప్పుడు రాజమండ్రి జైలు సెంట్రల్ జైలులో ఉన్నారు. చంద్రబాబు, లోకేష్, దత్తపుత్రుడు, బాలకృష్ణ ఎవరూ మన రాష్ట్రంలో ఉండరు. చంద్రబాబు సొంతిళ్లు పక్క రాష్ట్రంలో ఉంది. దత్తపుత్రుడి శాశ్వత చిరునామా హైదరాబాద్. దత్తపుత్రుడి ఇల్లాలు మాత్రం మూడు నాలుగేళ్లకు మారుతుందని ఎద్దేవా చేశారు. ప్యాకేజీ స్టార్‌కు భీమవరంతో, గాజువాకతో సంబంధం లేదు. ఎల్లో బ్యాచ్‌కు ప్రజల మీద ప్రేమలేదు. వీళ్లు కావాల్సింది కేవలం అధికారం. వీళ్లు కేవలం ఆంధ్ర రాష్ట్రాన్ని దోచుకోవడం. హైదరాబాద్‌లో దోచుకున్నది పంచుకుంటారు. వీళ్లంతా మనతోనే చేసేది కేవలం వ్యాపారమే. తన అభిమానుల ఓట్లను హెూల్‌సేల్‌గా అమ్ముకునేందుకు అప్పుడప్పుడు వస్తుంటాడు ప్యాకేజీ స్టార్. సొంత పార్టీని, సొంతవర్గాన్ని అమ్ముకేనే ఓ వ్యాపారి పవన్”– అని సీఎం జగన్ బహిరంగ సభలో విమర్శించారు.

గురువారం సామర్లకోటలో ఏర్పాటు చేసిన సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో సీఎం జగన్ పాల్గొన్నారు. అనంతరం జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగించారు. మీ బిడ్డ కడుతున్నవి ఇళ్లు కాదని, ఊళ్లని సీఎం జగన్ పేర్కొన్నారు. మనందరి ప్రభుత్వం వచ్చాక ఇళ్లు లేని 31 లక్షల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించామన్నారు. రెండేళ్లలోనే పేదల సొంతింటి కలను నెరవేర్చామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 17వేల జగనన్న కాలనీలు ఏర్పాటు అవుతున్నాయని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 7.43 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేశామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మరో 14.33లక్షల ఇళ్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని తెలిపారు. ప్రతీ పేదవాడి ముఖంలో చిరునవ్వు కనిపిస్తోందని సగర్వంగా చెప్పారు. లక్షల విలువైన ఆస్తిని అక్కచెల్లెమ్మల చేతిలో పెడుతున్నామని సంతోషం వ్యక్తం చేశారు

2





## స్కిల్ డెవలప్మెంట్ కేసులో లోకేష్‌కు భారీ ఊరట.

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 12:
స్కిల్ డెవలప్‌మెంట్‌అక్రమ కేసులో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఇవాళ ఉదయం నుంచి హైకోర్టులో సుదీర్ఘ విచారణ జరగ్గా మధ్యాహ్నానికి లోకేష్‌పై ఉన్న స్కిల్ కేసును హైకోర్టు క్లోజ్ చేసింది.
స్కిల్ డెవలప్‌మెంట్‌అక్రమ కేసులో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఇవాళ ఉదయం నుంచి హైకోర్టులో సుదీర్ఘ విచారణ జరగ్గా మధ్యాహ్నానికి లోకేష్‌పై ఉన్న స్కిల్ కేసును హైకోర్టు క్లోజ్ చేసింది. దీంతో లోకేష్‌కు బిగ్ రిలీఫ్ దక్కినట్టయ్యింది.

2

## రాజమండ్రి సెంట్రల్ జైల్లో చంద్రబాబుకు అస్వస్థత.



ఆంధ్ర ప్రగతి రాజమండ్రి అక్టోబర్ 12:
టీడీపీ అధినేత, మాజీ సీఎం నారా చంద్రబాబు ఇటీవల రాజమండ్రి సెంట్రల్ జైలులో అస్వస్థతకు లోనైన సంగతి తెలిసిందే. గత వారం రోజులుగా ఎండ తీవ్రత భారీగా ఉండటంతో బాబు ఒక్కసారిగా డీ హైడ్రేషన్‌కు గురయ్యారు. ఈ విషయంపై జైల్లో ఉన్న వైద్యాధికారికి చంద్రబాబు ఫిర్యాదు చేశారు. అనంతరం బాబుకు పరీక్షలు చేసి ఆరోగ్యంగానే ఉన్నారని చెప్పారు. ఆయన ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. అయితే.. గురువారం కూడా మరోసారి అస్వస్థతకు గురయ్యారు. దీంతో హుటాహుటిన వైద్యులు జైల్లో పరీక్షలు నిర్వహించారుచంద్రబాబు చర్మ సంబంధిత అలర్జీ వచ్చిందని వైద్యులు గుర్తించారు. దీంతో.. చర్మవ్యాధి వైద్య నిపుణులను పంపించాలని జైలు అధికారులు రాజమహేంద్రవరం జీజీహెచ్ సూపరింటెండెంట్‌కు లేఖ రాశారు..

మిగతాది 3లో...

## కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను కలిసిన నారా లోకేష్.

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ అక్టోబర్ 12:
ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ తర్వాత రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు మారిపోయాయి. ఫైబర్ నెట్, ఐఆర్‌ఆర్ కేసుల్లో కూడా సీఐడీ. చంద్రబాబు పేరును చేర్చింది.. మరోవైపు నారా లోకేష్‌కి ఇన్నర్ రింగ్ రోడు కేసులో నోటిసులు. రెండు రోజుల పాటు సీఐడీ విచారణ కూడా సాగింది.. అయితే, రాష్ట్రంలో తాజా పరిస్థితిపై కేంద్ర హెూంమంత్రి అమిత్ షాని కలిసి వివరించారు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్. సీఎం వైఎస్ జగన్ కక్షసాధింపు చర్యలను అమిత్ షా దృష్టికి తీసుకెళ్లినట్టు నారా లోకేష్ వెల్లడించారు.. చంద్రబాబు అరెస్ట్, విచారణ పేరుతో తనని వేధిస్తున్న జగన్ కక్ష సాధింపు చర్యలను అమిత్ షా దృష్టి కి తీసుకెళ్లిన నారా లోకేష్. ఆఖరికి తన తల్లి భువనేశ్వరి, భార్య బ్రాహ్మణి ని కూడా ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు అని అమిత్ షా ముందు ఆవేదన వ్యక్తం చేశారు.

2



## బిజెపి హెల్ప్ టిడిపిని

# గట్టెక్కిస్తుందా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 12:
ప్రస్తుతం ఏపీలో ఏదైనా హాట్ టాపిక్ ఉందా అంటే అది తెలుగుదేశం పార్టీలో చోటు చేసుకుంటున్న పరిణామాలే. సరిగ్గా ఎన్నికలకు ఎనిమిది నెలల సమయం ఉండగా ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్ట్ కావడం, అదే విధంగా పార్టీకి నెక్స్ట్ లీడర్ అని భావించే లోకేశ్ చుట్టూ కూడా స్కామ్ ల ఉచ్చు బిగిస్తుండడంతో టీడీపీ పరిస్థితి అంధకారంలో పడింది. అంతకు ముందు ఎన్నో కార్యక్రమాలతో తెగ హడావిడి చేసిన ఆ పార్టీ నేతలు.. ఇప్పుడు దిక్కు తోచని స్థితిలో ఉండిపోయారు. ప్రస్తుతం టీడీపీ ముందున్న ఏకైక లక్ష్యం చంద్రబాబును బయటకు తీసుకురావడం అలాగే ఈ స్కామ్ ల నుంచి వీలైనంత త్వరగా బయట పడడం. అయితే ఇది జరిగే పనేనా అంటే కేంద్ర సహకారం ఉంటే సాధ్యమే అని అభిప్రాయాలూ వ్యక్తమౌతున్నాయి. అయితే చంద్రబాబు అరెస్ట్ అయిన తరువాత టీడీపీకి బీజేపీ వ్యూహాత్మకంగా దూరం పాటిస్తూవస్తోంది. ఈ నేపథ్యంలో చంద్రబాబు అరెస్ట్ వెనుక బీజేపీ పెద్దల హస్తం కూడా ఉందనే వాదన బలపడుతూ వచ్చింది. అయితే టీడీపీ మాత్రం ఇవేవీ పట్టించుకోకుండా కేంద్ర సహాయం కోసం గట్టిగానే ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అమరావతి రింగ్ రోడ్ స్కామ్ లో ఇటీవల రెండు రోజులు విచారణ ఎదుర్కొన్నా నారా



లోకేశ్ మళ్ళీ హటాత్తుగా డిల్లీ వెళ్లారు. అక్కడ అమిత్ షాతో సమావేశం అయ్యారు. టీడీపీ నేతలపై ముఖ్యమంత్రి జగన్ వ్యవహరిస్తున్న తీరు, చంద్రబాబు నాయుడు పై అక్రమ అరెస్ట్ కేసు, తనపై జరుగుతున్నా అక్రమ విచారణ ఇవన్నీ కూడా లోకేశ్ అమిత్ షా ముందు వెళ్ళబుచ్చినట్లు తెలుస్తోంది. ఇక్కడ ఆసక్తికర విషయం ఏమిటంటే లోకేశ్ అమిత్ షా భేటీలో ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరితెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి కూడా ఉన్నట్లు సమాచారం. దీంతో టీడీపీ బీజేపీ మద్య ఎలాంటి చర్చలు జరుగుతున్నాయనిది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుత పరిస్థితుల నుంచి టీడీపీ గట్టెక్కాలంటే కేంద్ర పెద్దల సహకారం అవసరమైనందున టీడీపీ బీజేపీ దోస్తీ కట్టడం ఖాయమే అనే సందేహాలు కూడా వ్యక్తమౌతున్నాయి. మరి బీజేపీ హెల్ప్ టీడీపీని గట్టెకిస్తుందో లేదో చూడాలి.

# స్కిల్ డెవలప్మెంట్ కేసులో లోకేష్‌కు భారీ ఊరట.

లోకేష్‌ను స్కిల్ కేసులోనిందితుడిగా తాము చేర్చలేదని సీఐడీ చెప్పింది. ముద్దాయిగా చూపని కారణంగా ఆయన్ను అరెస్ట్ చేయబోమని కోర్టుకు సీఐడీ తెలిపింది. ఒకవేళ ఈ కేసులో నిందితుడిగా చేరిస్తే 41-ఏ కింద నోటీసులు ఇస్తామని న్యాయస్థానానికి సీఐడీ అధికారులు వెల్లడించారు.
ఈ కేసులో లోకేష్‌ను ఇవాళ్టి వరకూ లోకేష్‌ను మేము నిందితులుగా ఎఫ్ఐఆర్‌లో చేర్చలేదని హైకోర్టుకు సీఐడీ వివరించింది. హైకోర్టు తీర్పుతో టీడీపీ శ్రేణులు ఆనందంలో మునిగితేలుతున్నాయి. ప్రభుత్వం కక్షపూరితంగా, అక్రమంగా కేసులు బనాయించవచ్చు కానీ.. న్యాయస్థానాల్లో న్యాయమే జరుగుతుందని తెలుగు తమ్ముళ్లు చెబుతున్నారు. ఇది సీఎం వైఎస్ జగన్‌కు దిమ్మతిరిగే షాకేనని టీడీపీ శ్రేణులు చెప్పుకుంటున్నాయి. త్వరలోనే అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో కూడా శుభవార్త రావాలని.. టీడీపీ కార్యకర్తలు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఒక్క లోకేష్ విషయంలోనే కాదు.. టీడీపీ అధినేత చంద్రబాబుకు కూడా త్వరలోనే బిగ్ రిలీఫ్ రావొచ్చని ఆ పార్టీ నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.
స్కిల్ డెవలప్‌మెంట్ అక్రమ కేసులో మొదట్నుంచీ లోకేష్ పేరు ఉందా.. లేదా..? అనేది సీఐడీకే స్పష్టత లేదు. లోకేష్ పేరు లేదని చెబుతున్నప్పటికీ.. చంద్రబాబు అరెస్ట్ తర్వాత సీఐడీ చీఫ్ సంజయ్ మీడియాతో మాట్లాడుతూ ఈ కేసుకు సంబంధించిన నిధులు లోకేష్‌కు వచ్చాయని ఆరోపణలు చేశారు. అయితే లోకేష్‌కి ఈ శాఖతో ఎలాంటి సంబంధం లేదన్న విషయం జగమెరిగిన సత్యమే. లోకేష్ పంచాయతీరాజ్, ఐటీ శాఖలు నిర్వహించారు. అయితే కిలారు రాజేష్ ద్వారా వచ్చాయన్నది సీఐడీ ఆరోపణ. అంతకుముందు కిలారు రాజేష్ ఇంటి దగ్గర ఐటీ అధికారులు తనిఖీలు చేసి ఎటువంటి ఆధారాలు దొరకపోవడంతో ఆ కేసును మూసేశారు. కానీ.. కిలారు షెల్ కంపెనీల ద్వారా లోకేష్‌కు డబ్బులు వచ్చాయని సీఐడీ పదే పదే చెబుతోంది. దర్యాప్తు చేస్తున్నామని, ఆధారాలు లభిస్తే అదుపులోకి తీసుకునే అవకాశం ఉందని సీఐడీ అధికారులు పేర్కొన్నారు. అంతేకాదు వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా ఇదే పాటపాడడంతో ముందస్తు బెయిల్ కావాలంటూ లోకేష్ తరపు న్యాయవాదులు ముందస్తు బెయిల్ పిటిషన్ కోసం లంచ్ మోషన్ దాఖలు చేశారు. సీన్ కట్ చేస్తే.. అసలు స్కిల్ కేసులో లోకేష్ నిందితుడే కాదని.. ఆయనకు ఎలాంటి సంబంధంలేదని న్యాయస్థానం ముందే సీఐడీ క్లియర్ కట్ చెప్పింది.

# కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను కలిసిన నారా లోకేష్.

ఏమయితే, చంద్రబాబుపై ఎన్ని కేసులు పెట్టారు? నీ పై ఎన్ని కేసులు పెట్టారు అని లోకేష్ ని అడిగి తెలుసుకున్నారు అమిత్ షా. కక్ష సాధింపుతో జగన్ ప్రభుత్వం పెట్టిన కేసులు, ట్రైల్ కోర్టు, హై కోర్టు, సుప్రీం కోర్టు పరిధిలో వివిధ కేసులకు సంబంధించి జరుగుతున్న విచారణ గురించి అమిత్ షాకి వివరించారు లోకేష్. అంతే కాకుండా రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న చంద్రబాబు భద్రతపై కూడా ఆందోళన వ్యక్తం చేశాడు. 73 ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తి ని కేసుల పేరుతో ఇబ్బంది పెట్టడం మంచిది కాదు అని అమిత్‌షా అభిప్రాయపడ్డారట.. ఇక, చంద్రబాబు ఆరోగ్యం ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్న అమిత్ షా ,రాష్ట్రంలో జరుగుతున్న అన్ని పరిణామాలను గమనిస్తున్నాను అని లోకేష్ తో చెప్పారట అన్న అమిత్ షా. ఈ సమావేశంలో బీజేపీ అధ్యక్షురాలు పురంధరేశ్వరి, బీజేపీ తెలంగాణ అధ్యక్షులు కిషన్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఇక, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షాతో కలిసిన వివరాలను, ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు నారా లోకేష్.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తోందని, కక్షపూరితంగా చంద్రబాబును అరెస్టు చేసి జైల్లో పెట్టిందని అమిత్‌షాకు వివరించాను. జైల్లో చంద్రబాబు ప్రాణాలకు ముప్పు పొంచి ఉందనీ ఆయన దృష్టికి తీసుకెళ్లినట్టు నారా లోకేష్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

# ప్రతి పేదవాడి ముఖంలో ఆనందం చూడాలన్నదే నా లక్ష్యం.

నవరత్నాల్లోని ఏ పథకం తీసుకున్నా కూడా డీబీటీ, నాన్ డీబీటీ తీసుకున్నా కూడా ఇదే బాధ్యతతో అడుగులు వేశామని, రాష్ట్రవ్యాప్తంగా 35 పథకాలు పైగా మీ బిడ్డ ప్రభుత్వంలో అమలు అవుతున్నాయని సీఎం జగన్ పేర్కొన్నారు. పేదవాడి మీద ఉన్న ప్రేమతో వారి జీవితాలను మార్చాలని తపనతో ఈ 52 నెలల పాలనలోఅడుగులు వేశామని అన్నారు. కానీ గత ప్రభుత్వం ఏనాడు పేదలపై ప్రేమ, బాధ్యత చూపలేదని, మనం అధికారంలోకి వచ్చే నాటికి అక్షరాల కోటిమందికి పైగా సొంతిళ్లు లేని నిరుపేదలు కనిపించారని, ఇప్పుడు అదే ప్రభుత్వం, అదే రాష్ట్రం కేవలం ముఖ్యమంత్రి మాత్రమే మారాడని, ఈ రోజు 31 లక్షల మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చామని సీఎం జగన్ ఆనందం వ్యక్తం చేశారు. ప్రజలు తేడాను గమనించాలని కోరారు.
"ఋషులు, మునులు, దేవతలు మంచి కోసం యజ్ఞం చేస్తుంటే రాక్షసులు కుట్రలు చేస్తారని విన్నాం. నిజంగా ఇలాగే మనందరి ప్రభుత్వం పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తుంటే..ఇదే పెద్ద మనిషి చంద్రబాబు ఏకంగా పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వకూడదని కోర్టుల దాకా వెళ్లి కేసులు వేసి ఆపాలనే ప్రయత్నాలు ఎన్నో చేశారు. పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వడానికి మీ బిడ్డ తపన, తాపత్రయంతో అడుగులు వేస్తుంటే ఎన్నో అవరోధాలు కల్పించారు. మీ బిడ్డ ప్రభుత్వం రాగానే కోవిడ్ వచ్చింది. రెండేళ్ల పాటు రాష్ట్రానికి రావాల్సిన వనరులు తగ్గిపోయాయి. కోవిడ్ నియంత్రణకు ఖర్చులు పెరిగాయి. కానీ ఎక్కడా కూడా కారణాలు చెప్పలేదు. మీ బిడ్డ ఏదో ఒకటి చేసి మీ ముఖాల్లో చిరునవ్వులు చూడాలని అడుగులు వేశాడు."- అని సీఎం జగన్ చెప్పారు.
ప్రతి అక్కచెల్లెమ్మ ముఖంలో చిరునవ్వు చూడాలని తపన, తాపత్రయంతో కనీవిని ఎరుగని విధంగా 77 వేల ఎకరాలు సేకరించి 30.70 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ఇళ్ల పట్టాలు ఇచ్చామని సీఎం తెలిపారు. వాస్తవానికి ఆ 31 లక్షల ఇళ్ల పట్టాల మార్కెట్ విలువ ప్రాంతాన్ని బట్టి ఒక్కో ఇంటిస్థలం విలువ రూ.2 లక్షల నుంచి 12 లక్షల వరకు విలువ ఉందని, 31 లక్షల ఇళ్ల విలువ కేవలం రూ.2 లక్షలు అనుకున్నా అక్షరాల రూ. 75 వేల కోట్లు ఉంటుందని సీఎం చెప్పారు. అక్కచెల్లెమ్మలకు ఇళ్లు కట్టించే బృహత్తర కార్యక్రమంలో 22 లక్షల ఇళ్లు ఈ రోజు వేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయని, ప్రతి పేదవాడికి రూ.2.70 లక్షల వ్యయం అవుతుందని, ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు ఇస్తున్నామని, మరో 30 వేలు పావలా వడ్డీకే రుణాలు ఇచ్చామని, ప్రతి ఒక్కరికి మంచి జరిగిస్తూ ఉచితంగా ఇసుకను ఇస్తున్నామని దీని విలువ రూ.15 వేలు, సిమెంట్, స్టీల్, మెటల్, తదితర నిర్మాణ సామాగ్రి ధర తగ్గించి ఇస్తున్నాంమని, దీని విలువ మరో రూ.40 వేలు ఉంటుందని, ఒక్కో ఇంటికి రూ.2.70 లక్షలు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. కాలనీల మధ్య డ్రైనేజీ, నీటిసరఫరా, కరెంటు సరఫరాకు మరో రూ.32 వేల కోట్లు ఈ ప్రభుత్వం ఖర్చు చేస్తోందని పేర్కొన్నారు. ఇన్నివేల కోట్లు ఖర్చు చేస్తూ పేదల సొంతింటి కలను నెరవేర్చుతున్నామని, ఇన్నీ జరగాలంటే కేవలం ముఖ్యమంత్రే మారాడని, ఆనాడు ముఖ్యమంత్రికి, ఈ ముఖ్యమంత్రికి తేడాగమనించాలని కోరారు, మీ బిడ్డకు మనసుందని, మీపై ప్రేమ, బాధ్యత ఉన్నాయిని తెలిపారు.
2014%--%2019 పాలన చూస్తే కనీసం పేదవాడికి ఒక సెంట్ స్థలం కూడా ఇచ్చిన పాపాన పోలేని సీఎం ధ్వజమెత్తారు. చంద్రబాబుకు వేల కోట్ల సంపద ఉందని కానీ, తాను ఎమ్మెల్యేగా ఉన్న కుప్పంలో కూడా పేదలకు ఒక్క సెంట్ స్థలం కూడా ఇవ్వలేకపోయాడని విమర్శించారు. అదే కుప్పంలో నేడు 20 వేల ఇళ్ల పట్టాలు, 8 వేల ఇళ్ల నిర్మాణాలు జరిగాయని అది కూడా మీ బిడ్డ ప్రభుత్వంలోనే అని తెలిపారు. చంద్రబాబు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేశారని, 35 ఏళ్లుగా కుప్పానికి ఎమ్మెల్యేగా ఉన్నాడని అయినా కూడా అక్కడ పెదవాడి ముఖంలో చిరునవ్వు కనిపించాలంటే, ప్రతి గడపకు మంచి జరిగింది ఎప్పుడూ అంటే మీ బిడ్డ ముఖ్యమంత్రి అయిన తరువాతే జరిగిందని అన్నారు."గత ఐదేళ్లలో మీరే చూసి ఉంటారు. మీ బిడ్డ ప్రభుత్వం 52 నెలలుగా ఉంది. చంద్రబాబు అనే వ్యక్తి కంటిన్యూస్‌గా ఒక నెల అయినా రాష్ట్రంలో కనిపించాడా? కేవలం ఇప్పుడు రాజమండ్రిలో కనిపిస్తున్నాడు. ఇంతకు ముందు ఎప్పుడూ కనిపించలేదు. రాష్ట్ర ప్రజలంతా కూడా ఆలోచన చేయమని అడుగుతున్నాను. అందరిని విజ్ఞప్తి చేస్తున్నాను.ఆంధ్ర రాష్ట్రం ఆయనకు గాని, ఆయనను సమర్ధించేవారికి మన రాష్ట్రంపై ప్రేమ ఉందా అని అడుగుతున్నా..వీరేవ్వరూ కూడా మన రాష్ట్రంలో ఉండరు. ఆయన పార్ట్‌నర్ దత్తపుత్రుడు రాష్ట్రంలో ఉండడు. ఆయన కొడుకు, ఆయన బావ మరిది ఉండదు. ఆయన గజదొంగల ముఠాలో పార్ట్‌నర్లు ఈనాడు రామోజీ, రాధాకృష్ణ, టీవీ5 నాయుడు మన రాష్ట్రంలో ఉండరు. వీరికి మన రాష్ట్ర ప్రజలు ఎందుకు కావాలంటే ఏపీని దోచుకోవడానికి, దోచుకున్నది హైదరాబాద్‌లో పంచుకునేందుకు మన రాష్ట్రం కావాలి. ఇది వీరికి మన రాష్ట్రంపై ఉన్న ప్రేమ. ఇవన్నీ నిజాలు అవునా కాదా ఆలోచన చేయండి".- అని సీఎం తెలిపారు.
దత్తపుత్రుడి ఇళ్లు హైదరాబాద్‌లోనే శాశ్వతంగా ఉన్నాయని, కానీ ఆయన ఇంట్లో ఇల్లాలు మాత్రం ప్రతి మూడేళ్లకు ఒకసారి మారిపోతుంటారని సీఎం ఎద్దేవా చేశారు. మహిళలపై కాని, పెళ్లిళ్ల వ్యవస్థ పై కానీ పవన్ కు గౌరవం లేదని ఇలాంటి వ్యక్తి నాయకుడిగా ఎలా నమ్ముతారని సీఎం విమర్శించారు. .ఈ ప్యాకేజీ స్టార్ పోటీ చేసి ఓడిపోయిన భీమవరం, గాజువాకాతో కూడా సంబంధం లేదని, కేవలం ఈ నియోజకవర్గాలను పనిముట్లుగా చూసి యూజ్ అండ్‌త్రోగానే భావిస్తారని ఆరోపించారు.అంతేకాకుండా తన అభిమానుల ఓట్లు హెూల్‌సేల్‌గా అమ్ముకునేందుకు అప్పుడప్పుడు వస్తుంటారని దుయ్యబట్టారు. సొంత పార్టీని, సొంత వర్గాన్ని వేరే వారికి అమ్ముకునే వ్యాపారి పవన్ అని ఆరోపించారు. మన రాష్ట్రమైనా, మన ప్రజలైనా, మన కాపులైనా ఇలాంటి వ్యక్తికి ఏమీ ప్రేమ ఉంటుందో ఒక్కసారి ఆలోచన చేయాలని సీఎం కోరారు.
వీరందరిది కూడా ఒక్కటే మనస్తత్వమని, వీరికి అధికారం కావాల్సింది, వీరు దోచుకున్నది హైదరాబాద్‌లో పంచుకోవడానికేనని, ఇదీ మన రాష్ట్రంపై వీరికి ఉన్న ప్రేమ అని ప్రజలు ఆలోచించాలని తెలిపారు. మన రాష్ట్రంపై ప్రేమ లేని వారు.. మన రాష్ట్ర ప్రజలపై ప్రేమ లేని వారు, మన రాష్ట్రంలో కనిపించని వారు అనుక్షణం మన రాష్ట్రం గురించి మాట్లాడుతుంటారని, కోపంతో ఊగిపోతుంటారని, అధికారం చంద్రబాబుకు పోయే సరికి వీరందరికీ ఫ్యూజులు పోతాయని సీఎం విమర్శించారు."ఈ రోజు మన మట్టితో కానీ, మన మనుషులతో ఏరకమైన బంధం, అనుబంధం లేదు. వీరంతా మనతో చేసేది కేవలం వ్యాపారం మాత్రమేచేస్తారు. మన ఎస్సీలను నా ఎస్సీలు, నా బీసీలు, నా ఎస్టీలు, నా మైనారిటీలు అని కూడా వీరు చెప్పుకోలేరు. చివరికి కాపులను కూడా నా కాపులు అని కూడా చెప్పుకోలేరు. నా పేదవాడు అని కూడా చెప్పుకోలేరు. ప్రేమ, అనురాగం,బాధ్యత వీరు చూపరు. పైపెచ్చు ఎస్సీల్లో ఎవరైనా పుట్టాలని కోరుకుంటారా అని అంటారు. పేదలకు ఇంగ్లీష్ మీడియం చదువులు వద్దంటారు. పేదలకు ఇళ్లు ఇస్తామంటే సామాజిక సమతుల్యం దెబ్బతింటుందని కోర్టుల్లో కేసులు వేస్తారు. మన గురించి వీరికి పట్టనే పట్టదు. వీరి మనిషి సీఎంగా లేకపోతే అధికారంలో ఉన్న ప్రభుత్వం ఎంత మంచి చేసినా కూడా మంటలు పెట్టి చలి కాసుకోవాలని చూస్తారు. ఎంతటి దుర్మార్గాలు చేస్తున్నా కూడా అందరూ చంద్రబాబును సమర్ధిస్తారు. మసి పూసి మారడి కాయ చేస్తారు."- సీఎం జగన్ అన్నారు.
రాజకీయాలు అంటే అర్థం చనిపోయిన తరువాత కూడా బతకాలనే తపన, తాపత్రయంతో అడుగులు వేయటమని, దీన్నే రాజకీయం అంటారని, విలువలు, విశ్వసనీయత అంటారని సీఎం చెప్పారు. చెప్పాడంటే చేస్తాడని అంటారని, కష్టం వచ్చినా, నష్టం వచ్చినా నిలబడుతాడు అన్నవాడే రాజకీయ నాయకుడని, అలాంటి విలువలు, విశ్వసనీయత వీరికి ఉందా? అని సీఎం ప్రశ్నించారు. జగన్? పేరు చెబితే లంచాలు లేని డీబీటీ పాలన గుర్తుకు వస్తుందని చెప్పారు. బాబు పేరు చెబితే గజదొంగల ముఠా, పెత్తందారి అహంకారం గుర్తొస్తుందని ఆరోపించారు.

## ఈనెల 13న మహానందిలో జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం.

### -ఇన్చార్జి కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 12:
వారంలో ప్రతి బుధవారం, శుక్రవారం మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమంలో భాగంగా ఈనెల 13వ తేదీ మహానంది మండల కేంద్రంలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఇన్చార్జి కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మహానంది మండల తాసిల్దార్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తామన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## 3వ వార్డు లో సిసి రోడ్ల ను ప్రారంభించిన ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల అర్బన్ అక్టోబర్ 12:
నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 3 వార్డు నందు 20 లక్షల రూపాయలతో నూతన సిసి రోడ్లను నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మరియు మున్సిపల్ చైర్పర్సన్ మాబున్ని సా,కౌన్సిలర్ సమ్మద్, నేడు ప్రారంభించడం జరిగింది ముఖ్యంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక నిధులను ఏర్పాటు చేయడం జరిగింది వాటిని నేడు ప్రజలు ఎన్నో సంవత్సరాల నుండి వార్డులో రోడ్డు సమస్య తో ఇబ్బంది పడుతున్నారని నేడు వాటిని ప్రారంభించడంతో వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
ఈ సందర్భంగాఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని మూడో వార్డు ఓల్డ్ టౌన్ నందు 20 లక్షల రూపాయలతో రెండు నూతన రెండు సిసి రోడ్లను నేడు ప్రారంభించడం జరిగిందని ఎంతోకాలంగా ప్రజలు రోడ్ల సమస్యతో ఇబ్బంది పడుతున్నారని ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతం అలాగే అక్కడ ఇరుకుగా ఉండడంతో కాంట్రాక్టర్లు ముందుకు రాలేకపోయారని వారికి ప్రజలందరూ సహకరించడం తో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం వారి సమస్యను నెరవేర్చడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం ఏదైతే మంచికార్యక్రమం మొదలుపెట్టారో ఆ కార్యక్రమం ద్వారా సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే విధంగా ఏర్పాటు చేయడం అదేవిధంగా ప్రతి సచివాలయానికి 20 లక్షల రూపాయలు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరం ముఖ్యంగా ఓల్డ్ టౌన్ లో ప్రత్యేక శ్రద్ధ పెట్టి ప్రతి సచివాలయం పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని ఇంత గొప్ప కార్యక్రమం ఏర్పాటుచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి నంద్యాల నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.
ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంశావళి, నంద్యాల పట్టణ అధ్యక్షులు పడకండ్ల సుబ్రహ్మణ్యం, జాకీర్ హుస్సేన్ వైసీపీ కౌన్సిలర్ కలాం భాష, ఆరిఫ్ నాయక్ ,తబ్రీజ్, శాదిక్ భాష , కోఆప్షన్ సభ్యులు సలాం ముల్ల ,వైసిపి నాయకులు గోపాల్, దండే సుధాకర్, దండ శ్రీను, అమీర్ ,మరియు వార్డు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్య పరిరక్షణకు జగనన్న సురక్ష

### - ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 12:
నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్ అర్బన్ హెల్త్ సెంటర్ నందు నేడు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో బొగ్గులైన్, రైతు నగరం, క్రాంతి నగర్, బొమ్మల సత్రం ఊడుమలపురం, వెంకటేశ్వర పురం, సంబంధించి న వారికి నేడు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. పేదల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పథకమే జగనన్న సురక్ష అని ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి అన్నారు .
ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్ప రవి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగారూపొందించిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రతి పేదవానికి ఆరోగ్య రక్షగాఉపయోగపడుతుందని వివరించారు. పట్టణంలో మరియు గ్రామాలలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలనిసూచించారు.ఆరోగ్య సమస్యలు ఉన్న వారు స్పెషలిస్ట్ డాక్టర్ల చేత పరీక్షలు చేయించుకుని వారి సూచనల ప్రకారం మందులు వాడుతూ ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు. రాష్ట్రంలో ప్రతి పేద వానికి మెరుగైన వైద్యం అందించే లక్ష్యంతో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని రూపొందించి ఇంటికి వైద్యులు వెళ్లి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకుని తగిన సూచనలు ఇస్తూ వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మెరుగైన చికిత్సలు వైద్యం అందిస్తున్నారని తెలియజేశారు.



# ఘనంగా జగనన్న కాలనీ గృహాలకు గృహప్రవేశాలు.

## -జిల్లా ఇన్చార్జి కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి





ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు అక్టోబర్ 12:
జగనన్న లేఅవుట్ కాలనీల్లో నిరుపేదలందరికీ ఇళ్ళ పథకంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 44 వేల గృహాలు మంజూరు చేశామని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నిరుపేదలందరికీ ఇళ్లు పథకం కింద ప్రతి పేదవాడికి గూడు కల్పించాలన్న ప్రధాన నేపథ్యంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 7.43 లక్షల ఇళ్లను పూర్తి చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజవర్గం, సామర్లకోటలో వైఎస్సార్ జగనన్న హౌసింగ్ కాలనీ లేఔట్ లను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించే కార్యక్రమాన్ని నందికొట్కూరు పట్టణం పగిడ్యాల రోడ్ లోని వైఎస్సార్ జగనన్న కాలనీ లేఔట్ సమీపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో లైవ్ ద్వారా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందం రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, నందికొట్కూరు శాసనసభ్యులు తోగూర్ ఆర్థర్, మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా, నందికొట్కూర్ మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ రబ్బాని, హౌసింగ్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రమాదేవి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ అబ్దుల్ సుకూర్మియా, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ రహేత్, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటసుబ్బయ్య తదితర అధికారులు పాల్గొని వీక్షించారు.

గృహప్రవేశాలు ప్రారంభించిన అనంతరం అనంతరం జిల్లా ఇంచార్జి కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని 322 వైయస్ జగనన్న లేఔట్లు, సొంత స్థలాలు కలిగిన 44 వేల మందికి గృహాలు మంజూరు చేశామన్నారు. ఇప్పటివరకు 31 వేల గృహాలు లబ్ధిదారులు పూర్తి చేసుకున్నారన్నారు. నందికొట్కూరు మున్సిపాలిటీకి సంబంధించి వైయస్సార్ జగనన్న లేఔట్ లో 526 గృహాలు మంజూరు కాగా ఇప్పటి వరకు 209 గృహాలు పూర్తి చేసుకొన్న గృహాలకు గృహప్రవేశాలు ప్రారంభించామన్నారు. మిగిలిన గృహాలు వివిధ నిర్మాణ దశలలో ఉన్నాయని... ఇందుకు సంబంధించి గృహ నిర్మాణ శాఖ ద్వారా 6.28 కోట్ల రూపాయలను ఖర్చు చేశామన్నారు. అంతే కాకుండా మౌలిక సదుపాయాల సంబంధించి త్రాగునీటి సరఫరా కొరకు 67.5 లక్షలు, విద్యుద్దీకరణకు 80 లక్షలు, రహదారుల నిర్మాణానికి 25 లక్షలు, పైలాన్ కొరకు 50 వేల రూపాయలు, ఆర్చి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఖర్చు చేశామన్నారు. లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా నిత్యావసర వస్తువుల సరకులను కూడా ఇక్కడే పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే పారిశుధ్య చర్యలపై ఫోకస్ పెట్టి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. గతంలో ఏ విధంగా సంక్షేమ పథకాలు పొందుతున్నారో అదే రీతిలో ఈ కాలనీలో కూడా సంక్షేమ పథకాలు పొందేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. నంద్యాల పార్లమెంటు సభ్యులు పోచ బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి తిండి, కూడు, గుడ్డ అత్యవసరమని ఇందులో భాగంగానే ప్రతి నిరుపేద కుటుంబానికి గృహాన్ని నిర్మించి ఇవ్వాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయమన్నారు. నందికొట్కూరు నియోజకవర్గంలోని జగనన్న లేఔట్ లో 209 మంది గృహాలు పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. గృహ నిర్మాణాలే కాకుండా విద్యా, వైద్య ఇతర సంక్షేమ రంగాలకు కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్దపీట వేశారన్నారు.



# రోడ్లపై గోవులను వదలరాదు.

## - రోడ్లపై కనిపిస్తే గోశాలకు తరలింపు

## - డిఎస్పి మహేశ్వర్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి

ఆంధ్ర ప్రగతి నంద్యాల అర్బన్ అక్టోబర్ 12:
నంద్యాల పట్టణ పరిధిలో వివిధ కూడళ్లలోరోడ్లపై ఆవులను (గోవులను) వదలరాదని నంద్యాల మున్సిపల్ కమిషనర్ రవిచంద్రరెడ్డి, డిఎస్పి మహేశ్వర్ రెడ్డిలు పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో గురువారం ఆవుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మహేశ్వర్ రెడ్డి, కమిషనర్ రవిచంద్రరెడ్డిలు మాట్లాడుతూ పట్టణంలోని వివిధ ప్రధాన కూడళ్లలో, రోడ్లపై విచ్చలవిడిగా ఆవులను వదిలి వేయడం వల్ల కలిగే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, అలాగే స్పందనలో వచ్చిన ఫిర్యాదుల దృష్ట్యా ఆవులను తమ ఇళ్ల వద్దనే సంరక్షించుకోవాలని వారు యజమానులకు తెలిపారు. ఆదివారంలోపు ఆవులు రోడ్లపై ఉండరాదని, ఒకవేళ అలా కనిపిస్తే వెంటనే గోశాలకు తరలిస్తామని వారు పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా యజమానులు తప్పక తమ ఆవులను ఇళ్ల వద్దనే సంరక్షించుకోవాలన్నారు. ఈ సమావేశంలో శానిటరీ సూపర్వైజర్ లక్ష్మీనారాయణ, ఆవుల యజమానులు పాల్గొన్నారు.

# ప్రాధాన్యత కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టిసారించండి.

## -రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి.





ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 12:
ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి లక్ష్యం మేరకు ఫలితాలు సాధించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను సూచించారు. గురువారం మధ్యాహ్నం వ్యవసాయం, పశు సంవర్ధక, డెయిరీ డెవలప్మెంట్, రెవెన్యూ, రీసర్వే, జాతీయ రహదారులకు భూ సేకరణ, ఎంపీఎఫ్సి గోడౌన్ లకు భూ కేటాయింపు, ప్రాధాన్యత భవనాలు, ఉపాధి హామీలో వేజ్ జనరేషన్, జల్ జీవన్ మిషన్, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి ఆయా అంశాలలో దిశా నిర్దేశం చేశారు. ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయం నుండి ఇంచార్జి కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, కలెక్టరేట్ ఛాంబర్ నుండి డిఆర్ఓ పుల్లయ్య ఇతర జిల్లా అధికారులు సిఎస్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.జవహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలైన జగనన్న లేఅవుట్లలో గృహ నిర్మాణాలు, ప్రాధాన్యత భవనాల నిర్మాణాల పనులు పెండింగ్ లేకుండా త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లను సూచించారు. రబీ సీజన్ లో రైతులకు అవసరమైన విత్తనాలను రాయితీపై పంపిణీ చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న రైతుల ఈ క్రాప్ బుకింగ్, ఈకేవైసీ పూర్తి చేయించాలన్నారు. ఉపాధి హామీ పథకం క్రింద కూలీలకు పనులు కల్పిస్తూ సకాలంలో బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదుల దారుల సమస్యలు సంతృప్తి చెందే స్థాయిలో పరిష్కరించాలని కలెక్టర్లను సూచించారు.

# విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి 300 స్టీల్ ప్లేట్లు పంపిణీ చేసిన రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల.



ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 12:
రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల అధ్యక్షులు దండే దస్తగిరి ఆధ్వర్యంలో నిర్విరామంగా కొనసాగుతున్న సేవా కార్యక్రమాలు. పోలూరు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల ఆధ్వర్యంలో 300 స్టీల్ ప్లేట్లు వితరణ చేసినట్లు క్లబ్ అధ్యక్షులు దండే దస్తగిరి తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ మునగాల రామచంద్రారెడ్డి, రమేష్, సాయి సత్యనారాయణ, చెన్నకేశవరెడ్డి, మామిడి మధుసూదన్, మామిడి రాధిక సహాయ సహకారాలతో స్టీల్ ప్లేట్లు విద్యార్థినీ, విద్యార్థులకు వితరణ చేయడం జరిగిందని, దాతలను ఈ సందర్భంగా రోటరీ క్లబ్ సభ్యులు, గ్రామ ప్రజలు అభినందించడం జరిగిందని తెలిపారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల ద్వారా సేవా కార్యక్రమాలను కొనసాగించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థుల మధ్యాహ్నం భోజన కార్యక్రమానికి స్టీల్ ప్లేట్లు వితరణ చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, కోశాధికారి బాలకృష్ణ, పాఠశాల హెడ్మాస్టర్ పీ.ఆర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఎల్ఐసి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు మెరుగైన విద్య వైద్యం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్ ప్రభుత్వం.-ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి





ఆంధ్ర ప్రగతి నంద్యాల అర్బన్ అక్టోబర్ 12:
నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 27 వార్డు దేవ నగర్ టు లో కో ఆప్షన్ సభ్యులు శోభారాణి మరియు వార్డు ఇన్చార్జి భాష ఆధ్వర్యంలో 154 రోజు నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి నంద్యాల శాసనసభ్యులు శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొని ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి మెరుగైన సేవలు అందించటం ద్వారా పేదప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయని. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల యోగక్షేమాలు తెలుసుకొని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలు గురించి ఆరా తీశారు. ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు.
మరోసారి తనకు, సిఎం జగన్మోహన్‌రెడ్డికి అవకాశం ఇచ్చి గెలిపించాలని ప్రజలను కోరారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా? లేదా? సిఎం జగన్మోహన్ రెడ్డి పరిపాలన పట్ల సంతోషంగా ఉన్నారా? లేదా? అని ప్రజలను ఆరా తీయడం జరిగిందని. సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని చెప్పారు. ఓట్ల కోసం ఇంటికి వచ్చే నాయకులు అప్పట్లో ఉండే వారని, ఇప్పుడు ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించడం కోసం ప్రతి ఇంటికీ వస్తున్నామని తెలిపారు. ప్రతి ఇంటికి ప్రభుత్వం నుండి చేకూరిన లబ్ధిని వివరిస్తూ బుక్ లెట్లను లబ్ధిదారులకు అందజేశారు. నంద్యాల మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా ,వైస్ చైర్మన్ ఫామ్ షావలి పట్టణ అధ్యక్షులు పున్న శేషయ్య, జాకీర్ హుస్సేన్ ,జిల్లా కల్చరల్ వింగ్ అధ్యక్షుడు టి వి రమణ, వైసిపి కౌన్సిలర్లు , సాదిక్ భాష, మేష చంద్రశేఖర్, వైసిపి నాయకులు లక్ష్మీనారాయణ, కిరణ్, వార్డు వైసిపి నాయకులు కారు రవికుమార్ ,బి ఇమ్మానియేల్, ముత్తయ్య, ఎస్ రవికుమార్, కరీముల్లా, మోహన్, సనత్ ,ఈశ్వర్ ,శ్రీను, అఖిల్, శివ, ఇర్ఫాన్, కులాయి భాష ,మరియు మున్సిపల్ అధికారులు సచివాలయ సిబ్బంది వాలంటరీలు పాల్గొన్నారు.

# నంద్యాల పేరును ఇంటర్నేషనల్ స్థాయిలో నిలబెట్టిన నంద్యాల వాసులు.

ఆంధ్రప్రదేశ్ నంద్యాల అక్టోబర్ 12:
నంద్యాల జిల్లా ఆంధ్రప్రదేశ్ నుంచి ఇంటర్నేషనల్ స్థాయిలో పవర్ లిఫ్టింగ్ మరియు వెయిట్ లిఫ్టింగ్ ఈవెంట్లలో పుల్లయ్య రెండు గోల్డ్ మెడల్ ఒకటి సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది మరియు వీరన్న గారు రెండు కేటగిలలో గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది ఇద్దరు వ్యక్తులు ఇంటర్నేషనల్ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి ఈరోజు నంద్యాలకు రావడం జరిగింది. వీర్ని ఆహ్వానిస్తూ పూలమాలతో సత్కరించి గణేష్ కేంద్ర సమితి నిర్వాహకులు మరియు బంధుమిత్రులు అందరు కూడా ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని వారిని నంద్యాల కు ఆహ్వానించడం అయినది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు నిమ్మకాయల సుధాకర్ ,గణేష్ కేంద్ర సమితి చెందిన ప్రచార కార్యదర్శి చందా మోహన్ మరియు గణేష్ కేంద్ర సమితి సభ్యులు వైవి రమణ కనుమర్లపూడి నరసింహ ఎల్లయ్య, గిద్దలూరు శ్రీను, గోపీనాథ్, హిందూ దేవాలయ పరిరక్షణ సమితి పట్టణ అధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డి పాల్గొనడం జరిగింది. నంద్యాల జిల్లాకు గోల్డ్ మెడలు సాధించినందుకు నంద్యాల ప్రజలు రైల్వేస్టేషన్ నందు ప్రజలు హర్షద్వానాలు వ్యక్తం చేశారు.



# రాజమండ్రి సెంట్రల్ జైల్లో చంద్రబాబుకు అస్వస్థత.

అత్యవసరంగా పంపించాలని లేఖలో విజ్ఞప్తి చేశారు. ఒక అసోసియేట్ ప్రొఫెసర్, ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్‌ను జీజీహెచ్ అధికారులు కేటాయించారు. సెంట్రల్ జైలుకు వెళ్లిన వైద్యులు డాక్టర్ సూర్యనారాయణ, డాక్టర్ సునీత దేవి వైద్య పరీక్షలు నిర్వహించి.. అనంతరం సెంట్రల్ జైలు నుంచి బయటకు వచ్చి జీజీహెచ్‌కు వెళ్లారు. వైద్యులు నిశితంగా మరోసారి పరీక్షలు చేశాక.. ఎలాంటి ట్రీట్మెంట్ ఇవ్వాలి..? ఏం చేయాలనే దానిపై నిర్ణయం తీసుకోనున్నారు. ఇవాళ రాత్రికి చంద్రబాబు ఆరోగ్యంపై హెల్త్ బులెటిన్ కూడా రిలీజ్ చేసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. చంద్రబాబు అనారోగ్యంగా ఉన్నారని తెలియడంతో కుటుంబ సభ్యులు, అభిమానులు, టీడీపీ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి. ఆయన అనారోగ్యం నుంచి త్వరగా కోలుకోవాలని టీడీపీ నేతలు, కార్యకర్తలు పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు సైతం ప్రారంభించారు. జైల్లో చంద్రబాబుకు సరైన వసతులు లేవని కనీసం వేడి నీళ్లు కూడా ఇవ్వట్లేదని.. బ్యారక్‌లో ఎండతీవ్రత ఎక్కువగా ఉందని మొదట్నుంచీ ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్న విషయం తెలిసిందే. ఆ మధ్య హైకోర్టు, ఏసీబీ కోర్టుకు ఇదే విషయాన్ని బాబు తరఫు లాయర్ సిద్ధార్థ లూథ్రా కూడా వివరించారు. అయినప్పటికీ ఏమీ ప్రయోజనం లేకుండా పోయింది. అయితే అప్పుడే హౌస్ కస్టడీకి ఇచ్చి ఉన్నా.. లేకుంటే బెయిల్ ఇచ్చి ఉన్నా ఈ పరిస్థితి వచ్చేది కాదని టీడీపీ శ్రేణులు ఒకింత ఆవేదన చెందుతున్నాయి. ఇప్పటికే రెండుసార్లు బాబు అస్వస్థతకు గురవ్వడంతో మెరుగైన వైద్యం అందించాలని తెలుగు తమ్ముళ్లు కోరుతున్నారు. శుక్రవారం నాడు చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, కోడలు బ్రాహ్మణి.. పలువురు టీడీపీ కీలక నేతలు ములాఖత్ కాబోతున్నారని తెలిసింది.

# ఇంజనీర్ చిన్న పుల్లయ్య కుటుంబానికి 50 లక్షలు ఇచ్చి ఆదుకోవాలి- సిఐటియు డిమాండ్.

ఆంధ్ర ప్రగతి పాణ్యం అక్టోబర్ 12: గోరుకల్లు నుండి బేతంచెర్ల వరకు వాటర్ సరఫరా చేయడం కోసం మెగా ప్లాంట్ మేనేజర్ గా పనిచేస్తున్న ఇంజనీర్ చిన్న పుల్లయ్య డ్యూటీ ముగించుకుని వస్తున్న సమయం లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం చాలా బాధాకరమని ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు మెగాప్లాంట్ యాజమాన్యం 50 లక్షలు ఇచ్చి ఆదుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు జిల్లా ఉపాధ్యక్షులు కే మహమ్మద్ గౌస్, జిల్లా కార్యదర్శులు వెన్న బాల వెంకట్, లక్ష్మణ్ లు డిమాండ్ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ మెగా ప్లాంట్ పూర్తి చేయడం కోసం అహర్నిశలు కృషి చేస్తూ నిన్న రాత్రి డ్యూటీ ముగించుకుని వస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదంలో చనిపోవడం దురదృష్టకరమని, ఆ కుటుంబం చిన్న పుల్లయ్య జీతంతోనే బతుకుతుందని ఆ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని కేవలం రెండు లక్షలు ఇచ్చి చేతులు దులుపుకుంటే సరిపోదని 50 లక్షలు ఇచ్చి ఆదుకోవాలని,సిఐటియు గా యాజమాన్యంతో చర్చలు జరపగా 25 లక్షల రూపాయలు ఇచ్చేటట్లు ఒప్పుకోవడం జరిగిందని ఆ కుటుంబానికి ఏమాత్రం సరిపోవని కుటుంబంలో ఉన్న పిల్లలకు చదువు పూర్తయ్యే వరకు ప్రోత్సాహం అందించేలా యాజమాన్యం ఆలోచన చేయాలని అన్నారు.



అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి కూడా ఎక్స్రేషియా 25 లక్షలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, కార్యకర్తలతో పాటు చిన్న పుల్లయ్య కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, మెగా ప్లాంటు మేనేజర్ వాసు తో పాటు ఉద్యోగులు కూడా పాల్గొనడం జరిగింది.

# ఏపీ మున్సిపల్ పారిశుద్ధ్య కాంటాక్ట్ కార్మికుల నూతన కమిటీ ఎన్నిక.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 12: నంద్యాల సిపిఐ కార్యాలయంలో మున్సిపల్ పారిశుద్ధ్య కాంటాక్ట్ కార్మికుల పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య తెలిపారు.

సిపిఐ కార్యాలయంలో నంద్యాల మున్సిపల్ కార్మికుల సమావేశం రంజిత్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశమునకు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కె ప్రసాద్ ఎఐటియుసి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమని శ్రీనివాసులు డి శ్రీనివాసులు హాజరు కావడం జరిగింది.

అనంతరం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి సుంకయ్య మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో మునిసిపల్ కార్మికులు వారు అనారోగ్య పాలైన పట్టణాన్ని శుభ్రంగా ఉంచుతూ ప్రజలు అంటు రోగాల బారిన పడకుండా కాపాడుతూ ఉంటారు అటువంటి వారి సమస్యలను ఈ ప్రభుత్వం పరిష్కరించలేక పోతుంది వారికి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. అనంతరం మున్సిపల్ పారిశుద్ధ కాంట్రాక్ట్ కార్మికుల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా కే రంజిత్ .ఉపాధ్యక్షులుగా మంగమ్మ .చిన్నమ్మ.ప్రధాన కార్యదర్శిగా పి ప్రతాప్.సహాయ కార్యదర్శులుగా





లలితమ్మ.శివరాముడు.కోశాధికారిగా పెద్ద మద్దయ్య.తో పాటు 21 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు

# శిక్షణ పొంది ట్రైనింగ్ లో ట్రాకర్ విభాగంలో గోల్డ్ మెడల్ సంపాదించిన నంద్యాల జిల్లా పోలీసు డాగ్ "మార్షల్".

## -సంతోషం వ్యక్తం చేసిన నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 12: 21 వ ఆంధ్రప్రదేశ్ ఇంటలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ విజయవాడ వారు మంగళగిరిలోని సి టి సి లో బేసిక్ కానైన్ అండ్ కెనైన్ శిక్షణ పొందిన ట్రైనింగ్ పోలీసు డాగ్స్ కు మరియు వాటి హ్యాండ్లర్ కు నిర్వహించిన మిడ్ టర్మ్ పరీక్షలలో నంద్యాల జిల్లా కు చెందిన డాగ్ "మార్షల్" బెల్జియన్ మలినోయిస్ జాతి డాగ్ గోల్డ్ మెడల్ సాదించడం జరిగింది. మరియు దాని హ్యాండ్లర్ అయినఏ.స్వాములు కు మొదటి స్థానం సాధించడం జరిగింది.అంతేకాక పరీక్షలోనూ,డాగ్ యొక్క విదేయతలోను, దాని ట్రైనింగ్ నందు ఇలా అన్నీ విభాగాలలో మొదటి స్థానం సాదించి ఓవర్ అల్ ఛాంపియన్ షిప్ సాదించడం జరిగింది. ఐ ఎస్ డబ్ల్యు ఏపీ విజయవాడ నిర్వహించిన ట్రాకర్ విభాగంలో "కానైన్ అండ్ కెనైన్ హ్యాండ్లర్ ట్రైనింగ్" (21వ బ్యాచ్)ని నంద్యాల జిల్లా పిసి 739 స్పేర్ హ్యాండ్లర్ శ్రీ టి.మధు సుధాకర్ విజయవంతంగా పూర్తి చేసి స్పేర్ హ్యాండ్లర్ గా రెండవ స్థానం సాదించడం జరిగింది. ఐ ఎస్, ఏపీ విజయవాడ నిర్వహించే ఎక్స్ప్లోజివ్ విభాగంలో నంద్యాల జిల్లాకు చెందిన డాగ్ "హనీ" లాబ్రడార్ రిట్రీవర్ ఫిమేల్‌తో పాటు శ్రీ ఎం.మహేష్, %ూజ% 2278 "కానైన్ మరియు కెనైన్ హ్యాండ్లర్ ట్రైనింగ్" (21వ బ్యాచ్) విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ఏదైనా దొంగతనం,హత్య,బాంబు పేలుళ్ళు, టెంపుల్ విఐపి మొదలైనవి జరిగినప్పుడు మన నంద్యాల జిల్లాకు శిక్షణ పొందిన డాగ్ లను ఆంధ్రప్రదేశ్ డిజిపి కె.వి రాజేంద్రనాధ్ రెడ్డి ఆదేశాలమేరకు డా. సుమిత్ సునీల్ గరుడ్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్, ఏపీ శిక్షణ పొందేందుకు పోలీసు డాగ్ లను కేటాయించడం జరిగింది.ఈ శిక్షణలో బాగంగా అత్యంత ప్రతిభ కనపరచి గోల్డ్ మెడల్ సంపాదించి ట్రైన్నింగ్ పూర్తి చేసుకొని నంద్యాల జిల్లాకు వచ్చిన "ట్రాకర్" విభాగంలో గోల్డ్ మెడల్ సంపాదించిన డాగ్ "మార్షల్" దాని హ్యాండ్లర్ స్వాములు, స్పేర్ హ్యాండ్లర్ టి.మధు సుధాకర్ లను మరియు ఎక్స్ప్లోజివ్ విభాగంలో డాగ్ "హనీ" లాబ్రడార్ రిట్రీవర్ ఫిమేల్ దాని హ్యాండ్లర్ ఎం.మహేష్ ను



జిల్లా ఎస్పీ అభినందించారు.అనంతరం వారికి క్యాష్ రివార్డులను అందించడం జరిగింది. అనంతరం శిక్షణ పూర్తి చేసుకొని వచ్చిన పోలీసు డాగ్ ల యొక్క పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది.

ఈ కార్యాక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ జి.వెంకట రాముడు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు డి.ఎస్.పి బ్రాంచ డి.ఎస్.పి జెవి సంతోష్ ,రిజర్వు ఇన్స్పెక్టర్ లు సుధాకర్,శ్రీనివాసులు,మంజునాథ్ రెడ్డిఆర్ఎస్ఐ లు ,సిబ్బంది పాల్గొన్నారు.




# విజయదశమి నుండి సీఎం క్యాంప్ ఆఫీస్ విశాఖలో..!

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 12: ఉత్తరాంధ్ర అభివృద్ధి పేరుతో అధికార యంత్రాంగాన్ని తరలించేందుకు ఏపీ ప్రభుత్వం రెడీ అవుతోంది. విజయదశమి నుంచి సీఎం క్యాంప్ ఆఫీస్ విశాఖలోనే ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.రాజధాని తరలింపు అనే పేరు లేకుండా ఉత్తరాంధ్ర అభివృద్ధి అని కలరింగ్ ఇస్తోంది. ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం పేరుతో అధికారులు తరచూ అక్కడికి వెళ్లాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఉత్తరాంధ్ర అభివృద్ధి సాకుతో సీనియర్ అధికారులు, శాఖాధిపతులు అక్కడికి రావాలని ఉత్తర్వులో పేర్కొంది. అధికారులు విశాఖలో ఉండేందుకు ట్రాన్సిట్ వసతి కోసం కమిటీ వేసింది. మంత్రులు, సీనియర్ అధికారులు అక్కడ ఉండేందుకు వసతి ఏర్పాట్లు చేయాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. సీఎంకు సహాయపడేందుకు మిగతా అధికారులు కూడా విశాఖలో ఉండేలా ఏర్పాట్లకు కమిటీ నియమించింది. పాలనా రాజధాని విశాఖకు తరలివెళ్తుండటంతో, వెనుకబడిన తమ సంగతేంటని రాయలసీమ వాసులు ప్రశ్నిస్తున్నారు. ఉద్యోగులకు కల్పిస్తున్న ఉచిత వసతి సౌకర్యం గడువును వచ్చే జూన్ 26వ తేదీ వరకు పొడిగించింది. ఉద్యోగుల వివరాలు సేకరించే పనిలో ప్రభుత్వం నిమగ్నమైంది. వసతి పొడిగింపుపై సెప్టెంబర్లోనే రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉద్యోగులకు కల్పిస్తున్న ఉచిత వసతి సౌకర్యం పొడిగించిన వెనుక మతలబు ఉందని కొందరు ఉద్యోగులు అనుమానాలు వ్యక్తం చేశారు. ఉచిత వసతి సౌకర్యానికి ఒప్పుకుంటే, అమరావతి నుంచి వైజాగ్ వెళ్లేందుకు అంగీకరించినట్లేనని చెబుతున్నారు. ఉచిత సౌకర్యాన్ని ఎందుకు పొడిగించారో డైరెక్ట్ చెప్పకుండా దొడ్డిదారిలో వివరాలు సేకరిస్తోందని ప్రభుత్వంపై కొందరు ఉద్యోగులు మండిపడుతున్నారు. ఉత్తరాంధ్రలో వెనుకబాటుతనం, వామపక్ష తీవ్రవాదం, గిరిజనులు ఎక్కువగా ఉండటం వంటి కారణాలతో, ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని నీతి ఆయోగ్ సూచించింది. ఉత్తరాంధ్ర అభివృద్ధి సమీక్షల కోసం సీఎం జగన్ విశాఖలో బస చేయాల్సి ఉన్నందున క్యాంప్ ఆఫీసు, బస గుర్తింపు కోసం కమిటీని ఏర్పాటు చేసింది. పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్ రావత్ , సాధారణ పరిపాలన శాఖ మానవ వనరుల విభాగం కార్యదర్శులతో కూడిన కమిటీని నియమించింది. ఏపీ పునర్విభజన చట్టంలో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పని చేస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును సీఎం సమీక్షించాల్సి ఉందని, దీని కోసం ముఖ్యమంత్రి జగన్ విశాఖలో ఉండాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం తెలిపింది. జీవో 2015 సీఎస్ జవహర్రెడ్డి విడుదల చేశారు. హైదరాబాద్ నుంచి అమరావతికి వచ్చిన ఉద్యోగుల ఉచిత వసతి వివరాలు సేకరిస్తోంది. ఉచిత వసతి పొందే ఉద్యోగుల పూర్తి వివరాలు పంపించాలని అన్ని ప్రభుత్వ శాఖల హెచ్వోడీలకు సాధారణ పరిపాలన శాఖ నోట్ పంపింది. సచివాలయం, శాసనసభ, రాజ్భవన్, హైకోర్టు ఉద్యోగులు, ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని హెచ్వోడీ కార్యాలయాల్లో ఉద్యోగుల వివరాలు సేకరిస్తోంది. ముందుగా అత్యవసరంగా ఉద్యోగుల ఐడీ నకళ్లు పంపించాలని హెచ్వోడీలకు ఆదేశాలు జారీ చేసింది. 2023 జూన్ నుంచి 2024 జూన్ వరకూ ఉచిత వసతి, ట్రాన్సిట్ వసతి సదుపాయాలను కల్పిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఎనిమిదేళ్లుగా విజయవాడ, గుంటూరు నగరాల్లోని వేర్వేరు ప్రాంతాల్లో కేటాయించిన వసతి సదుపాయాలను పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సచివాలయం, హెచ్వోడీలు, హైకోర్టు, రాజ్ భవన్ ఉద్యోగులకు ఈ వసతి సదుపాయాన్ని ప్రభుత్వం కల్పిస్తోంది.

## సంపాదకీయం

# అన్ని పార్టీలదీ అధికార దాహమే!

గురువారం 12-10-2023

ఎన్నికల్లో లబ్ధిపొందడం, అధికారంలో కొనసాగడం, తమకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం..అదే పాలనగా అద్భుతమైన పాలనా తీరుగా అభివర్ణిస్తూ పాలక పార్టీలు ప్రజలను వంచిస్తున్నాయి. ఎన్నికల్లో ప్రజలను బురిడీ కొట్టించడం కోసం బిజెపి, కాంగ్రెస్ సహా ప్రాంతీయ పార్టీలు పోటీపడుతున్నాయి. ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపిస్తున్నాయి. కొండమీది కోతిని తెచ్చి ఇస్తామని అంటున్నాయి. అలవికాని ఆశలు చూపుతున్నాయి. ఆచరణ సాధ్యం కాని హామీలు ఇస్తున్నాయి. భారత్‌లో రాజకీయాలను రానురాను..తమ స్వంత వ్యవహారాల్లాగా మార్చుకోవడం జాతీయస్థాయిలో అయినా, ప్రాంతీయ స్థాయిలో అయినా ఆయా పార్టీలు అలవర్చుకున్నాయి. అధికారంలోకి వస్తేచాలు..ఏదైనా చేయవచ్చన్న ధీమాలో పార్టీలు ఉన్నాయి. అక్రమ సంపాదనలు, అధికార దర్పం సాధారణ విషయంగా మారుతోంది. కేంద్రంలోని బిజెపి, కాంగ్రెస్‌తో పాటు రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీలు ఇందుకు అతీతులేం కాదన్న రీతిలో పరిస్థితులు ఉన్నాయి. అధికారం లో ఉంటే అదేదో తమ సొంత వ్యవహారాల్లో చేసేస్తున్నారు. చట్టాలు, రాజ్యాంగం అన్నీ మరచిపోతున్నారు. తాము చేస్తున్నదే సరైన విధానం అన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. అన్నిచోట్లా ఆధిపత్య రాజకీయాలు నడుస్తున్నాయి. ఈ నిరంకుశత్వ విధానాల కారణంగా ప్రజలకు చేటుగా తయారయ్యింది. రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న ఎపికి చెందిన పార్టీలు బిజెపిని మాత్రం ప్రశ్నించడం లేదు. వైసిపి, టిడిపిలు పరస్పర కలహం వల్ల నష్టపోతున్నది ప్రజలే అని గుర్తించడం లేదు. పరస్పర విరుద్ధమైన వైసిపి, టిడిపి, జనసేన మూడింటినీ లోబర్చుకోవడం కోసం మరోవైపు కేంద్రంలోని బిజెపి చేయని ప్రయత్నాలు లేవు. తెలంగాణ లోనూ బిఆర్ఎస్ పైనా బిజెపి ఒత్తిడి పెంచడం చూస్తున్నాం. అలాగే అధికారంలో ఉన్న వైసిపి, బిఆర్ఎస్‌లు కూడా అధికార దుర్వినియోగంలో ముందున్నాయి. తమకు ఎదురులేదన్న రీతిలో పాలకులు ఉన్నారు. ప్రాంతీయ పార్టీలు పరస్పర కలహాలతో జుట్టును కేంద్రం చేతుల్లో పెడుతున్నారు. దీంతో పరిస్థితి దారుణంగా తయారైంది. లౌకిక ప్రజాస్వామ్యాన్ని, సమాఖ్య తత్వాన్ని కాలరాచే రాజకీయ దాడులకూ, కుయుక్తులకూ పాలకుల తీరు అద్దం పడుతున్నది. ప్రాంతీయ పార్టీలు తమ మనుగడ కోసం కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి తలవంచుతున్న తీరు అత్యంత దుర్మార్గం కాక మరోటి కాదు. దీనికితోడు ఆయా పార్టీలు కూడా కేంద్రంలో ఉన్న పార్టీలకు తలొగ్గి తమ పబ్బం గడుపుతున్నాయి. వచ్చే ఎన్నికల నాటికి ఎలాగోలా ప్రత్యక్ష పరోక్ష మద్దతుదారులను పెంచుకోవడం ద్వారా అధికారన్ని మరింత పదిలం చేసుకోవాలన్న ఎత్తుగడలో బిజెపి ఉంది. ఒక దశలో మోడీ విధానాలపై విరుచుకుపడిన కెసిఆర్ ఇటీవల మౌనం దాల్చడంతో బిజెపి, బిఆర్ఎస్‌లు మళ్లీ దగ్గరయ్యాయనే సందేహాలు వస్తున్నాయి. పారదర్శకత లేని పాలక పార్టీల వ్యూహాలు, అవకాశవాదాలు ప్రజలకు పెద్దగా ఉపయోగం లేదు. ఓట్ల వేటకోసం ఎపి సిఎం జగన్ మాత్రం కేవలం డబ్బుల పందేరాన్ని నమ్ముకున్నారు. టిఆర్ఎస్ కాస్తా బిఆర్ఎస్‌గా మారిన తర్వాత దేశవ్యాపితంగా ప్రత్యామ్నాయం తీసుకొస్తామని అన్న కెసిఆర్ ప్రగతిభవన్‌కు పరిమితం అయ్యారు. . అయితే తాము ప్రస్తుతానికి మహారాష్ట్రలో మాత్రమే పోటీ చేస్తామని ఇటీవల కెటిఆర్ స్పష్టీకరించారు. బిఆర్ఎస్ నేస్తంగా వున్న మజ్లిస్ నేత ఒవైసీ కూడా మూడో ఫ్రంట్ కెసిఆర్ నాయకత్వాన ఏర్పడాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సర్వేలు కాంగ్రెస్‌కు అనుకూలంగా వుండగా బిజెపి నేతలు మాత్రం తమకు అనుకూలంగా వుంటాయనీ హంగ్ సభలో బిజెపినే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ప్రకటించారు. టిడిపి అనుకూల ఓటర్లు ఆంధ్ర ప్రాంత ఓటర్ల కోసం ఇదంతా చేస్తున్నారనే భావన బలపడింది. బిజెపి కూడా రకరకాలుగా స్పందించింది. కాంగ్రెస్‌లో అనేక సమస్యలు, అనైక్యతలు వున్నా బిఆర్ఎస్‌కు అదే ప్రధాన ప్రత్యర్థి అని కెసిఆర్ కూడా అంగీకరించి వున్నారు. అందువల్లనే బహుశా దానికి అవకాశం లేకుండా చేయడం కోసం మోడీ రంగంలోకి దిగారనుకోవాల్సి వుంటుంది. దక్షిణాదిన అసలే టికానా లేని బిజెపి కాంగ్రెస్‌కు ఏ విధంగానూ అవకాశం ఇవ్వకూడదనే గట్టి వైఖరితో వుంది.మరోవైపు చంద్రబాబు అరెస్టు కేంద్ర బిజెపి అండదండలు కనీసం ఆమోదం లేకుండా జరిగి వుండదని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. తెలుగుదేశంలోనూ చాలా మందిలో ఇదే భావం వుంది. అయినా సరే ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి లోకేష్, బాలకృష్ణ, అచ్చెంనాయుడు వంటి వారు బిజెపికి సంబంధం లేదని పదేపదే చెబుతున్నారు. ఆ బిజెపి నేతలతో కలసి మాట్లాడితే ఏదో ఉపశమనం దొరుకుతుందని ఢిల్లీలో మకాం వేసి మంతనాలు జరుపుతున్నారు. గతంలో చంద్రబాబు, ఇప్పుడు పవన్ కళ్యాణ్ మోడీ సర్కారును పోటీపడి పొగుడుతూనే వున్నారు. కేంద్రంలో మోడీని, రాష్ట్రంలో జగన్‌ను ఓడించడం కోసం టిడిపి, జనసేనలతో కలసి వెళ్తామని సిపిఐ ప్రకటించింది. బిజెపితో ప్రత్యక్ష పరోక్ష అవగాహన అనుబంధం వున్న వారెవరితోనూ కలిసే అవకాశమే లేదని సిపిఎం నాయకులు వెల్లడించారు. ఏక కాలంలో పరస్పర విరుద్ధమైన వైసిపి, టిడిపి, జనసేన మూడింటినీ లోబర్చుకోవడమే గాక బిఆర్ఎస్ పైనా ఒత్తిడి పెంచడం చూస్తున్నాం. తమలో తాము కలహించుకుంటూ రాష్ట్రానికి అన్యాయం చేసే ఈ పార్టీలు బిజెపిని మాత్రం ప్రశ్నించడం లేదు. పైపెచ్చు పరస్పర కలహాలతో జుట్టు దాని చేతుల్లోనే పెడుతున్నారు. మొత్తంగా అన్నిచోట్లా ఆధిపత్య రాజకీయాలు నడుపుతున్నారు. ఇందులో ఎవరి వ్యూహాలు వారివే. పాలక పార్టీలు తమ మనుగడ కోసం చేస్తున్న యత్నాలు, వేస్తున్న ఎత్తుగడలు ప్రజలు గమనిస్తున్నారు. హానికర విధానాలపై పోరాడవలసిన తరుణమిది. ఎన్నికలు జరుగుతున్న వేళ ప్రజలు జాగరూకతతో అధికారం వెలగబెట్టిన పార్టీల తీరును గమనించి నడుచుకోవాల్సి ఉంది. వారి అధికార అహంకారాన్ని అణిచివేసే ఆయుధం ఓటని గుర్తించాలి.